సాయి సూర్య
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 07 మార్చి 2025 | పేజీలు : 4




## సోమరాజు గూడె లో సోమేశ్వర దేవాలయం గుడి నిర్మాణ ప్రతిష్ట

## మొదటి ప్రాధాన్యత మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి. ఆ తర్వాతే ఏదైనా

వేసవి దృష్ట్యా ఎక్కడ కూడా తాగునీటి సమస్య రావద్దు

పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు

అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు జరగాలి

మిగతా 4లో



## మోత్కూల గూడ హనుమాన్ దేవాలయ నిర్మాణానికి ధ్వజస్తంభం దాత

- ఈదులపల్లి గ్రామ టిఆర్ఎస్ యువ నాయకులు,(పి ఎ సి ఎస్ ) డైరెక్టర్ ముత్యాల నరసింహులు గౌడ్
- ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ధ్వజస్తంభం దాత నరసింహ గౌడ్ ని అభినందించారు






## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి

### ధర్మాన గూడెం నుండి పెద్ద తుండ్ల వరకు బీటీ రోడ్డు వేయాలి

### -భూ సమస్యలు పరిష్కరించాలి

### -సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే

యాచారం సూర్య న్యూస్ ( మార్చి 06):. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల సబ్సిడీ అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య అన్నారు. గురువారం సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం యాచారం మండల పరిధిలో ధర్మాన్నగూడెం లో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. 2025 జనాభా లెక్కల ప్రకారం 1000 జనాభా ఉన్నారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో గ్రామ ప్రజలకు నీటి సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. గ్యాస్ సబ్సిడీ కోసం 284 కుటుంబాలు దరఖాస్తు చేసుకోగా, 201 కుటుంబాలకు 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ రాలేదన్నారు. గ్యాస్ సబ్సిడీ ప్రజలకు అందాలని ఆయన డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ కాకపోవడం ఆయన అధికారులను విమర్శించారు. గత ప్రపంచంలో ధర్మాన గూడెం, పెద్ద తుండ్ల వరకు డిటి రోడ్డు కోసం మాజీ ఎమ్మెల్యేకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసిన, రోడ్డు మంజూరు అయిందని చెప్పడం తప్ప ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం వల్ల రెండు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు, ఎం బాలరాజ్, కార్యదర్శి పి రమేష్, ఎం రాములు, పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వద్దు.

ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని లబ్దిదారుల వద్దకు చెక్కుల పంపిణి..



(నందిగామ సూర్య టుడే మార్చ్ 6)ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వద్దని, ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం రోజున షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నందిగామ మండలానికి సంబదించిన 33 మంది లబ్ధిదారులకు రూ. 33,03,828 లక్షలు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. పేద కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరాలని రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలో కూడా నిధులను మంజూరు చేస్తుందని అన్నారు.ఇంకా రానివారికి ఎటువంటి సందేహాలు అవసరం లేదని త్వరలో మిగిలిన వారికీ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న స్థానికంగా ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, తహసీల్దార్ రాజేశ్వర్ మండల పార్టీ అధ్యక్షుడు నర్శింలు, నేతలు రాం రెడ్డి,కొమ్ము కృష్ణ,కుమార స్వామి గౌడ్,చంద్ర పాల్ రెడ్డి కృష్ణ, కృష్ణ గౌడ్,రవీందర్ గౌడ్,నర్శింలు, సీతారాం మంకాల శ్రీశైలం, ఆవుల శివ శంకర్, విగేష్న రెడ్డి, బుగ్గ శ్రవణ్ సములయ్య గుండాల వేణుగోపాల్ శేఖర్ రెడ్డి , రాజలింగం గౌడ్ వెంకటేష్ , నర్సింహ జ్ఞానేశ్వర్ వెంకట చారి, అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్రపతి భవన్ లో చండూరు చేనేత కళాకారుల ప్రతిభా ప్రదర్శన

• రాష్ట్రపతికి వివరించిన జాతీయ అవార్డు గ్రహీత గంజి యాదగిరి,జాతీయ మెరిట్ అవార్డు గ్రహీత చిలుకూరి శ్రీనివాసులు





చండూరు మార్చి 6 (సూర్య టుడే): బుధవారం సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో చేనేత కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శనలతో కూడిన వివిధత్ కా అమృత మహోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రారంభించారు. తెలంగాణ వ్యాప్తంగా 20 మంది చేనేత హస్త కళాకారులు ఈ ప్రదర్శనకు ఎంపిక కాగా నల్గొండ జిల్లా చండూరు కి చెందిన జాతీయ అవార్డు గ్రహీత గంజి యాదగిరి,జాతీయ మెరిట్ అవార్డు గ్రహీత చిలుకూరు శ్రీనివాసులు ఉండడం విశేషం. తమ నైపుణ్యంతో తయారు చేసినటువంటి చేనేత ఉత్పత్తులను ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కు అలాగే రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మకు అలాగే ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు స్వయంగా వివరించారు. ఈ చేనేత కళాకారుల ఉత్పత్తులను చూసి ప్రముఖులంతా ఎంతగానో అభినందించారు. గంజి యాదగిరి, చిలుకూరు శ్రీనివాసులు జాతీయస్థాయిలో ప్రతిభ చాటడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజులపాటు ప్రదర్శన జరగనుంది.

# ఆధ్యాత్మిక జీవనం ముఖ్యం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మోత్కూల గూడ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో విగ్రహ, ధ్వజ స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం



(నందిగామ సూర్య టుడే మార్చ్ 6)సమాజంలో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు ఎంతో ముఖ్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలంలోని మోత్కూల గూడ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం నందు విగ్రహ,

ధ్వజ స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ విశ్వ శంకర్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు నిజంగా నరసింహ యాదవ్ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే వేట హాజరయ్యారు..

# మోత్కూల గూడ హనుమాన్ దేవాలయ నిర్మాణానికి ధ్వజస్తంభం దాత







(నందిగామ సూర్య టుడే మార్చ్ 6)
రంగారెడ్డి జిల్లా,నందిగామ మండలం,మోత్కూల గూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి ఈదుల పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ యువ నాయకులు,,(పి ఎ సి ఎస్ ) డైరెక్టర్ ముత్యాల నరసింహులు గౌడ్ తమ వంతు మోత్కూల గూడ శ్రీ వీర ఆంజనేయస్వామి ఆలయానికి ధ్వజస్తంభం దాత మన గ్రామాలకి ఎలాంటి సమస్య వచ్చిన నేనున్నానని ప్రజలకు భరోత్సవిస్తూ ముందుకు వెళుతున్న టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని హనుమంతుని కృప అందరి పై ఉండాలని అంటూ తన పూర్వజన్మ సుస్మితంగా భావించారు.ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మోత్కూల గూడ హనుమాన్ ధ్వజస్తంభం దాత నరసింహ గౌడ్ ని ఘనంగా శాలువా తో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి,గ్రామ పెద్దలు, యువకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# బొడ్రాయి పండుగలో పాల్గొన్న బీజేపీ నాయకులు



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 6)
: ఫరూక్ నగర్ మండలం పరిధిలోని ఏలికట్ట గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బొడ్రాయి పండుగ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, గ్రామస్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ, సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, బీజేపీ నాయకులను అందే బాబయ్య, శ్రీ వర్ధన్ రెడ్డి ని వంశీ , ప్రశాంత్ ముదిరాజ్ రవి నాయక్ ని సత్కరించి, అభినందనలు తెలిపారు. పండుగ సందర్భంగా గ్రామంలో సంభ్రమశోభిత వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో బీజేపీ కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ బీజేపీ నాయకులు శివ మరియు గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మనసుకు ప్రశాంతత

దేవాలయ అభివృద్ధి పునః ప్రతిష్ఠ కార్యక్రమాలతో గ్రామాల్లో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం

మోత్కులగూడ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ యువ నాయకుడు వై రవీందర్ యాదవ్



(నందిగామ సూర్య న్యూస్ టుడే మార్చి 6)
ఆధ్యాత్మిక చింతనతో మనసుకు ప్రశాంతత చేకూరుతుందని బీఆర్ఎస్ యువ నాయకులు వై. రవీందర్ యాదవ్ అన్నారు. నందిగామ మండలం మోత్కులగూడ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి, వినాయక స్వామి, విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధి, పునర్ ప్రతిష్టాపన కార్యక్రమాలతో గ్రామీణ ప్రాంతాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది అన్నారు. భక్తితో భగవంతుని పూజిస్తే కోరిన కోరికలు తీరుతాయని, ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని అలవర్చుకోవాలన్నారు. గ్రామస్తులందరూ ఐక్యతతో దేవాలయాలను అభివృద్ధి చేసుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పీఏసీఎస్ చైర్మన్ అశోక్ మాజీ చైర్మన్ విఠల్, మాజీ సర్పంచులు శ్రవణ్ పట్వారీ, అశోక్, జె.కె నర్సింలు, రాజు, మాజీ ఎంపీటీసీలు దేవేందర్ యాదవ్, శ్రీశైలం, దార సురేష్, బేగ్, నాయకులు జెట్ట రమేష్, వానరాసి నరసింహా, మహేష్, శివ, చెన్న కేశవులు, కుమార్ గౌడ్, నర్సింహా గౌడ్ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు..

# పాఠశాల అభివృద్ధి లక్ష్యం గా ప్రముఖులు విరాళాలు



చండూర్ మార్చి 6 (సూర్య టుడే): బంగారిగడ్డ ప్రాథమిక పాఠశాలకు భారీగా విరాళాలు డాక్టర్. పాల్వాయి రవి చరణ్ 50 వేల రూపాయలతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బంగారిగడ్డ విద్యార్థులు ఆడుకోవడానికి గాను ఒక బిగ్ స్లైడర్ ( జారుడు బండ ), ఒక మేరీ గో రౌండ్ 6 సీటర్ (రంగులరాట్నం ), ఒక రైన్స్ బో లాడర్ , 32 టి.వి ఇంచుల బహుకరించారు .అదే విదంగా బోయపల్లి దేవదాసు 15 వేల రూపాయల విలువ విలువ చేసే మరొక 32 ఇంచుల టి.వి ని బహుకరించారు, మరొక ధాత డాక్టర్. కామేశ్వర్ 10 వేల రూపాయలతో పాఠశాలకు ఒక మైక్ సెట్ ని బహుకరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్. వెంకటేశ్వర్లు. వారితో ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థుల అభివృద్ధి ని కాంక్షిస్తూ విరాళం ఇచ్చిన డాక్టర్. రవి చరణ్ కి, బోయపల్లి దేవదాసు కి డా. ఇర్గి. కామేశ్వర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల ను మా పాఠశాలలో చేర్పించాలని తద్వారా మన బంగారిగడ్డ పాఠశాల బలోపేతం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.


# శ్రీ రాచన్న స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి


తేదీ 06/03/2025 న,
జహీరాబాద్ సూర్య న్యూస్ కోహీర్ మండలం బడంపేట్ గ్రామంలో శ్రీ రాచన్న స్వామి జాతర మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.వారికి ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు.గిరిధర్ రెడ్డి శ్రీ రాచన్న స్వామి వారికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ఆలయ సిబ్బంది %డ% కమిటీ సభ్యులు వారికి ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ ఈవో, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి,ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు దయానంద్ పాటిల్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,మండలాల నాయకులు మరియు మాజీ వైస్ యం.పి.పి,మాజీ యం.పి.టి.సిలు,మాజీ సర్పంచ్ లు,మాజీ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు ఆలయ సిబ్బంది%డ%అర్చకులు హాజరయ్యారు.





## అంగరంగ వైభవంగా వన్నాడ, వివాహ వేడుకలు





షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 6): షాద్ నగర్ పట్టణానికి చెందిన వన్నాడా ప్రకాష్ గౌడ్, లావణ్య కూతురు ప్రణవి కళ్యాణ్ గౌడ్ వివాహము గురువారం,శంషాబాద్ మల్లిక కన్వెన్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన వధూవరులను మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలుమంత్రి డీకే అరుణ, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీమంత్రి డాక్టర్ పి శంకర్రావు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, కే చెన్నయ్య అగునూరు విశ్వం నడికూడా సరిత యాదగిరి యాదవ్, చెంది తిరుపతిరెడ్డి రఘు మా రెడ్డి సుధాకర్ రెడ్డి లతో పాటు, కొత్తూరు మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షులు,జే.సుదర్శన్ గౌడ్, నరసింహాయాదవ్, అగనూరు బస్వం, సర్వర్ పాషా కొత్తూరు జే.గోవర్ధన్ గౌడ్, జర్నలిస్టు మోహన్ రెడ్డి, అల్వాల దర్శన్ గౌడ్, లక్కాకుల రమేష్, శ్రీధర్ రాజు, చీపిరి శివరాములు యాదవ్, అనిల్ యాదవ్, ముత్యాల్ యాదవ్, కలాల్ రమణ గౌడ్, పి శ్రీనివాస్ గౌడ్, నక్క మల్లేష్ గౌడ్, నీళ్ల రవీందర్ గౌడ్, పి.వెంకటేష్ గౌడ్, కత్తి చంద్రశేఖర అప్ప, నక్క బాలరాజు, కలల్ శ్రీనివాస్ గౌడ్, కోటిలింగం గౌడ్, లక్ష్మయ్య గౌడ్, తదితరులు నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నేర్మట నుండి బంగారిగడ్డ లింకు రోడ్డుకు బీటి రోడ్డు వేయాలి: సిపిఐ( ఎం)

**ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట: సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ**



చండూర్ మార్చి 6 (సూర్య టుడే):
నేర్మట నుండి బంగారిగడ్డ లింకు రోడ్డుకు బీటి రోడ్డు వేయాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. గురువారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల కోసంనిరంతరం పోరాడేదే సిపిఎం జెండానే అని ఆయన అన్నారు. నేర్మట నుండి లెంకలపల్లి, శేరి గూడెం, పుల్లెంల ఈ గ్రామాల లింకు రోడ్లకు బీటి రోడ్డు వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.
సర్వేలో ఇంటి జాగా లేనటువంటి, పేదలు ఇల్లు లేనటువంటి కుటుంబాలు, రేషన్ కార్డు లేనటువంటి కుటుంబాలు చాలామంది ఉన్నారని అనే విషయం స్పష్టంగా తెలుస్తుందన్నారు. సుమారు 10 సంవత్సరాల నుండి ఇండ్ల స్థలాలు ఉండి ఇల్లులేక, రేషన్ కార్డులు పెన్షన్లు లేక ఎంతోమంది పేద ప్రజలు ప్రభుత్వంపై ప్రభుత్వంపై ఆశలు పెట్టుకుని వేయికళ్లతో ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. ఒకే చిన్న ఇంటిలో రెండు కుటుంబాలు బతుకుతున్నటువంటి పరిస్థితి ఉందని, రైతు రుణమాఫీ రాక కూలీలకు ఇస్తున్నటువంటి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రాగా ఎంతోమంది పేద ప్రజలు తమ ఆవేదనను సిపిఎం నాయకులకు వెలిబుచ్చారని అన్నారు. ప్రజా సమస్యలపై అనేక గ్రామాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి తాసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంఇచ్చిన హామీలను అమలు చేయలేకపరిష్కారం చూపకపోగా రకరకాల కారణాలతో వాయిదా వేస్తూ పోతా ఉన్నది అందుకే సిపిఎం ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమం చేపట్టిందని ఆయన అన్నారు. కమ్యూనిస్టుగా ఉన్న భగత్ సింగ్ ను మతోన్మాద పార్టీలు తమ నాయకుడిగా చెప్పుకుని చరిత్రను వక్రీకరిస్తున్నారని విమర్శించారు.ఈనెల 23న వాడవాడనా గ్రామ గ్రామాన భగత్ సింగ్ వర్ధంతిని నిర్వహించాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ చరిత్రను యువకులకు వివరించి చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బల్లెం స్వామి,సిపిఎం నాయకులు ఈరటి వెంకటయ్య, ఎస్కే జహంగీర్, వెంకన్న, యాదయ్య, నరసింహ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో దుండగుల కాల్పుల లో మరణించిన, గంప ప్రవీణ్ తండ్రి తో ఫోన్ ద్వారా మాట్లాడి నా కేటీఆర్


## ఫోన్ ద్వారా మాజీ మంత్రి కేటీఆర్, రవీందర్ యాదవ్ ఫోన్ ద్వారా బాధితులకు, సానుభూతి, ఓదార్పు

షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 6) :ఉన్నత విద్యను అభ్యసించేందుకు అమెరికా వెళ్ళిన కేశంపేట మండలానికి చెందిన గంప రాఘవులు కుమారుడు గంప ప్రవీణ్ ను దుండగులు హతమార్చడం పట్ల మాజీ మంత్రి కే. తారకరామారావు, కేశంపేట మండలం మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గురువారం సాయంత్రం వై. రవీందర్ యాదవ్ కేశంపేట మండల కేంద్రంలోని గంప రాఘవులు స్వగృహంలో శ్రేణులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అమెరికాలో హత్యకు గురైన రాఘవులు కుమారుడు గంప ప్రవీణ్ మృతి చాలా బాధాకరమని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ కు రవీందర్ యాదవ్ ఫోన్ ద్వారా బాధితుడు రాఘవులుతో ఫోన్ లో మాట్లాడించారు. జరిగిన దారుణం చాలా బాధాకరమని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ధైర్యంగా ఉండాలని, గంప ప్రవీణ్ మృతదేహాన్ని వీలైనంత తొందరగా భారతదేశానికి రప్పించేందుకు భారత రాయబార సంస్థతో మాట్లాడతానని చెప్పారు. పూర్తి వివరాలు రవీందర్ యాదవ్ కు అందజేయాలని మంత్రి కేటీఆర్ గంప ప్రవీణ్ తండ్రి రాఘవులతో ఫోన్ లో చెప్పారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ మాట్లాడుతూ గంప ప్రవీణ్ మృతి ఎంతో బాధాకరమని అన్నారు. ఉన్నత చదువు కోసం విదేశాలకు వెళ్లి అక్కడ హత్యకు గురి కావడం పట్ల రాఘవులు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయనతోపాటు బి ఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, నవీన్



కుమార్, నాయకులు జమాల్ ఖాన్, సాజిద్,చింతకుంటపల్లి రమేష్ యాదవ్, గోపాల్, యాదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నట్లు రమేష్ యాదవ్ సూర్య టుడే తో తెలిపారు.

### రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత కుమారుడు వివాహ వేడుక కు హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 6):లిగురువారం జరిగిన పలు వివాహ వేడుకలలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పాల్గొని పెండ్లి, కుమారుని, కుమార్తెను అక్షంతలతో ఆశీర్వదించారు. అందులో భాగంగా హైదరాబాద్ లో హిమాయత్ సాగర్ వద్ద ఉన్న ఆనంద కన్వెన్షన్ హాల్ లో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత కుమారుడు ప్రభు - సౌమ్యల వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అగ్గనూర్ బస్వ%శీ%, కొమ్ము కృష్ణ,నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ప్రాధాన్యత మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి.. ఆ తర్వాతే ఏదైనా





చండూర్ మార్చి 6 (సూర్య టుడే): చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీ లలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనుల పై అధికారులతో సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు ఉండాల ని అన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గంలోని చండూరు చౌటుప్పల్ మున్సిపాలిటీల లలో మౌలిక సదుపాయాల కల్పన, జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుపై హైదరాబాదులో రెండు మున్సిపాలిటీల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు కొత్తగా నిర్మించిన ట్యాంకులు, పైపులైన్లు వాటి కనెక్టివిటీ, త్రాగునీటి వనరుల లభ్యత పై కులంకశంగా చర్చించారు.

## సోమరాజు గూడె లో సోమేశ్వర దేవాలయం గుడి నిర్మాణ ప్రతిష్ట



చండూర్ మార్చి 6 (సూర్య టుడే):
గట్టుప్పల్ మండల పరిధిలోని అంతంపేట గ్రామ పంచాయితీ పరిధిలో సోమరాజు గూడ సోమేశ్వర శివాలయ గుడి నిర్మాణంలో భాగంగా శివలింగం, నంది విగ్రహం, నవగ్రహాలు, నాగ బంధం విగ్రహాలు, ప్రతిష్టించారు. అనంతరం గజస్తంభం ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. ఈ జాతరలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గుడి ప్రాంగణం అంతా భక్తి శ్రద్ధలతో మారుమ్రోగింది. ఇందుర్తి గ్రామానికి చెందిన దేవాలయ గర్భగుడి నిర్మాణ ధాత కుంభం శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, యువకులు, చిన్నారులు అన్నప్రసాద వితరణ ను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామిని జగన్నాథం, గుడి చైర్మన్ అయితగోని భుజంగం గౌడ్, వైస్ చైర్మన్ వీరమల్ల అశోక్ గౌడ్, ఉప సర్పంచ్ ఈరమళ్ళ రాజు గౌడ్, రాచమల్ల వెంకట్ రెడ్డి, పూసపాటి శంకరప్ప, సోమరాజు గూడ అంతంపేట గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఔటర్ రింగ్ రోడ్డు పై ఓ కారు బీభత్సం ఇద్దరు వ్యక్తులు మృతి



ఆదిభట్ల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 6
వండర్ లా సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై ఒక కారు బీభత్సం సృష్టించడంతో ఇద్దరు మృతి చెందిన ఘటన ఆదిభట్ల మున్సిపాలిటీ రావిర్యాల సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో బొంగ్లూర్ నుంచి తుక్కుగూడ వైపు అతి వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి డివైడర్ పై ఉన్న చెట్లకు నీళ్లు పెడుతున్న వాటర్ ట్యాంకర్ ఎపి28టి ఈ 3479 వెనకాల నిలబడిన వ్యక్తిని బలంగా ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బ్రీజా కారు టీఎస్ 07 జీఎం 1210 వాటర్ ట్యాంకర్ ను ఢీకొని కిందికి వెళ్లడం తో కారు డ్రైవర్ పక్కన ముందు కూర్చున్న వ్యక్తి కె. రవీందర్ రెడ్డి 50 అక్కడికక్కడే మృతి చెందాడు. ఔటర్ రింగ్ కార్మికుడుగా పనిచేస్తున్న వ్యక్తి కొంగర కాలన్ గ్రామానికి చెందిన చెనమోని రాములుగా గుర్తించారు. డ్రైవింగ్ చేసి గాయపడిన వ్యక్తి బత్తి కృష్ణారెడ్డి 45ని నగరంలోని హస్తినాపురంలోని అరుణ హాస్పిటల్ కు అంబులెన్స్ లో తరలించారు. ఈ విషయమై ఇద్దరి మృతదేహాలను ఇబ్రహీంపట్నం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

## గంప ప్రవీణ్ హత్య ఎంతో దారుణం బాధాకరం

### రంగా రెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ తీవ్ర దిగ్భ్రాంతి



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 6):
రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థి గంప ప్రవీణ్ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లడం జరిగింది అక్కడ దుండగులు ప్రవీణ్ ను గన్ తో కాల్చి చంపడం ఎంత కిరాతకమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. కేశంపేట్ లోని వారి గృహనికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మీనారాయణ గుప్తా ఫోన్ లో కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. పరామర్శించిన వారిలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ సామాజికవేత్త నీల రవీందర్ ఫరుక్ నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ సోమ రాఘవేందర్ మరిపెద్ది శ్రీనివాస్ తదితరులు పరామర్శించడం జరిగింది.

## కన్నుల పండుగ గా బైర్ ఖాన్ పల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 6):
కేశంపేట మండలం బైరఖాన్ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం కన్నుల పండుగ గా నిర్వహించారు. స్వామివారి కళ్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భగవంతుడిని మనసుతో ఆరాధిస్తే కోరిన కోరికలు తీరుస్తాడని, ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే తో పాటు స్థానిక నాయకులను కళ్యాణోత్సవ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పల్లె నర్సింగరావు, మాజీ సర్పంచులు యాదగిరి రావు, వెంకటయ్య నాయకులు జమాల్ ఖాన్, సాజిద్, బాబు, ద్రోణాచారి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రకటించిన యూత్ డిక్లరేషన్ ను అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనీ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ



చండూర్ మార్చి 6 (సూర్య టుడే):
గురువారం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ వేదికగా ప్రియాంక గాంధీ చేతుల మీదుగా తెలంగాణ లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు కాగానే యూత్ డిక్లరేషన్ అమలు చేస్తామని బహిరంగంగా ప్రకటించారు. యూత్ డిక్లరేషన్ లో మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ చేస్తామని, ప్రభుత్వం ఏర్పాటు అయిన సంవత్సరం లోపు జాబ్ క్యాలెండర్ ప్రకటించి నియామకాలు చేపడతామని యూత్ డిక్లరేషన్ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై 15 నెలలు గడుస్తున్నా నేటికీ అమలు చేయకపోవడం యువత పట్ల నిర్లక్ష్యమని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించేంతవరకు ప్రతినెల 4 వెల నిరుద్యోగ భృతి చెల్లిస్తామని అమలు చేయకుండా మోసగించారని అన్నారు. జిల్లా కేంద్రాలలో ఎంప్లాయిమెంట్ ఎక్సైజ్లను, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం శోచనీయమని అన్నారు. ప్రైవేటు కంపెనీలలో తెలంగాణ యువతకు 75% రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్థానిక పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. యువత విద్య ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకునేందుకు యూత్ కమిషన్ ఏర్పాటు చేసి 10 లక్షల వరకు వడ్డీలు లేని రుణ సదుపాయం కల్పిస్తామని యూత్ డిక్లరేషన్ లో అన్నారు. యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుడ్డేటి సుజిత్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాసు నరేష్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, నాయకులు మానే కుమారస్వామి, సాతిరి మనోజ్, దోనూరి